సూర్య
ఎన్టీఆర్ - కృష్ణా
శనివారం 21 సెప్టెంబర్ 2024 పేజీలు 8

# ఇబ్బందులు కలగకుండా చూసుకోండి

## అన్న క్యాంటీన్ల నిర్వహణపై కమిషనర్ సమీక్ష



విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ : విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవారం విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్‌లో అన్న క్యాంటీన్ల నిర్వహణ పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న 11 అన్న క్యాంటీన్లకు ప్రతి ఒక్క అన్న క్యాంటీన్ కి ఒక స్పెషల్ ఆఫీసర్గా ఉన్న ఆఫీసర్లతో ఈ సమావేశాన్ని నిర్వహించారు. ప్రతి అన్న క్యాంటీన్లో ఆహారంలో నాణ్యత, పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా, ఫుడ్ టోకెన్ల వివరాలు, మరుగుదొడ్ల నిర్వహణ తదితర అంశాలపై సమీక్ష సమావేశంలో చర్చించారు. ప్రతి అన్న క్యాంటీన్లో స్పెషల్ ఆఫీసర్ గమనించిన సమస్యలపై వెంటనే తగు చర్యలు

మిగతా 2లో







# మా మొర ఆలకించే నాధుడే లేడా?

### అవుట్ ఫాల్స్ మీద దృష్టిపెట్టండి

### పంట భూమి కాస్త సౌడు భూమిగా మారిపోతుంది : కోడూరు రైతులు

కోడూరు, మేజర్ న్యూస్ : ఎన్ని ప్రభుత్వాలు మారిన తమ తలరాత మారటం లేదని కోడూరు మండలం 15 నెంబర్ 16 నెంబర్ కాలువ కింద

2 లో

# దిగ్విజయంగా

## వంద రోజులు పాలన

### ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



• 2లో..



### ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సేవలందిస్తున్న

# మంచి ప్రభుత్వం

### సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ డా. జి.సృజన

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్ :** ప్రజల ఆకాంక్షల మేరకు సుపరిపాలన అందిస్తూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలుచేస్తున్న మంచి ప్రభుత్వం మీ ముందుందని.. పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన కోరారు. ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ డా. జి.సృజన విజయవాడ రామలింగేశ్వరనగర్‌లో ఇంటింటిని సందర్శించి ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చ డంలో భాగంగా ప్రభుత్వం అవ్వాతాతలకు రూ. 4 వేలు, దివ్యాంగులకు రూ. 6 వేలకు పెన్షన్‌ను పెంచి అందజేయడం జరుగుతోందన్నారు. ఆకలితో అలమటిస్తున్న నిరుపేదలను ఆదుకోవాలన్న ఆలోచనతో అన్నా క్యాంటీన్లను పునఃప్రారంభించి,

2

# కూటమితో..

## పంచాయతీలకు పునర్జీవం

### అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్



• 2లో..



# ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

### కూటమి వందరోజుల పాలనపై సంబరాలు

### వందరోజుల పాలన అత్యద్భుతం ప్రజల్లో అభద్రతాభావం తొలగింది : ఎమ్మెల్యే సౌమ్య

• 7లో..



# సుపరిపాలన అంటే

## చంద్రబాబు పాలనే...

వివరాలు 5లో...



# సంక్షోభంలోనూ సంక్షేమమే లక్ష్యం

### పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా

• 7లో..

(మొదటిపేజీ తరువాయి)



## ఇబ్బందులు కలగకుండా చూసుకోండి

తీసుకునేటట్టు ప్రణాళికను సిద్ధం చేసి వెంటనే ఆ సమస్యను పరిష్కరించేలా ఈ సమావేశంలో చర్చించారు. అన్న క్యాంటీన్లో ఏ సమస్య వచ్చినా వెంటనే 15 నిమిషాలలో ఆ సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## కూటమితో పంచాయతీలకు పునర్జీవం

**అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్**



**కోడూరు, మేజర్ న్యూస్ :** వైసీపీ ప్రభుత్వంలో నిధులు, లేక ఇబ్బంది పడిన గ్రామ పంచాయతీలకు పునరుజ్జీవం పోసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తైన సందర్భంగా శుక్రవారం కోడూరు మండల పరిధిలోని మాచవరం గ్రామంలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం గ్రామసభకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ విచ్చేశారు. ముందుగా ఇంటింటికి తిరిగి 100 రోజులలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి కరపత్రాలు అందించి, ప్రజల యోగక్షేమలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తమ ప్రభుత్వం గత ప్రభుత్వం మాదిరిగా కక్ష సాధింపు చర్యలు చేపట్టక,గ్రామీణ అభివృద్ధి పైనే దృష్టి సారించిందని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లక్ష రూపాయల చొప్పున 400 పంచాయతీలకు సొంత నిధులు కేటాయించి గ్రామ అభివృద్ధికి దోహదపడుతున్నారని తెలిపారు. మాచవరం గ్రామంలో గత టిడిపి ప్రభుత్వంలో చాలావరకు సిమెంట్ రోడ్లు వేసామని, ప్రస్తుత ప్రభుత్వంలో ఇంకా మిగిలిన రోడ్లన్నీ వేసి నూటికి నూరు శాతం అభివృద్ధి పరుస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు భయభ్రాంతులనుంచి విముక్తి కలిగించిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు తమ ప్రభుత్వంలో మెగా డీఎస్సీ ద్వారా నిరుద్యోగ యువతకు 16,437 ఉద్యోగాలు, పింఛన్ ఒకేసారి రూ.4వేలకు పెంపు, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఒకటో తేదీ జీతాలు, రూ.1674.47 కోట్లు బకాయిల చెల్లింపు, అన్నా క్యాంటిన్ల పునః ప్రారంభం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, బుడమేరు ముంపు బారిన పడిన విజయవాడ ప్రజలకు చంద్రబాబు స్వయంగా అందించిన సహాయక చర్యలు తమ ప్రభుత్వం వంద రోజుల్లో ప్రజలకు చేసిన సేవలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్ శ్రీనివాస్, ఎంఈఓ రామదాసు, శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ అప్పికట్ల లక్ష్మి,, కూటమి నాయకులు బండే శ్రీనివాసరావు, మర్రె గంగయ్య, ఉల్లి శేషగిరిరావు, కొల్లూరు వెంకటేశ్వరరావు, బండి రాఘవ,కురాకుల శివయ్య, కూరాకుల ప్రసాద్, రెడ్రౌతు కృష్ణబాబు, నరహరిశెట్టి మాణిక్యాలరావు, కాగిత రామారావు, బచ్చు వెంకటేష్, పూత బోయిన సాయిబాబు, గోగినేని సోమశేఖర రావు, తోట సోమశేఖర రావు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు స్థానిక పార్టీ నేతలు పాల్గొన్నారు.

## మామిళ్ళపల్లి మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు మృతి



**పామర్రు సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గ పరిధిలోని మామి ళ్ళపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఆముదా లపల్లి వెంకటేశ్వరరావు (77) ఆకస్మిక మరణం చెందారు. శుక్రవారం ఉదయం ఆయన అస్వస్థతకు గురికాగా కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు హుటా హుటిన ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ వెంకటేశ్వర రావు మృతి చెందారు. మామిళ్ళపల్లి గ్రామ సర్పంచ్ గా 2001 నుండి 2006 వరకు ఈయన బాధ్యతలు నిర్వహించారు. ఈయన భార్యసర్పంచ్గా కూడా 2006 నుండి 2013 వరకు సర్పంచ్‌గా చేశారు. ప్రస్తుతం ఈయన కుమారుడు సుబ్రమణ్యం గ్రామ సర్పంచ్‌గా ఉన్నారు. మృతి చెందిన వెంకటేశ్వరరావుకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె గలరు. వెంకటేశ్వరరావు మృతి పట్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలమంచిలి గణేష్, పలువురు నాయకులు, మాజీ గ్రామ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ నాయకుడు శ్రీనివాసరావు తదితరులు తమ సంతాపం ప్రకటించారు.

# మా మొర ఆలకించే నాథుడే లేడా?





(మొదటిపేజీ తరువాయి)

రైతుల ఆవేదన చెందుతున్నారు. అవుట్ ఫాల్స్ పని చేయకపోవడం వలన ఉప్పునీరు ఎదురు రావటంతో తమ పంట భూమిలన్ని సౌడు భూములుగా మారిపోతున్నాయని, అధికారులకు ఎన్ని సార్లు మొరపెట్టుకుంటున్న తమ మొరను ఆలకించే నాధుడే లేదని రైతులు తమ గోడును చెప్పుకుంటున్నారు. ఎలాగో కాస్త వరుణ దేవుడు కరుణ వల్ల నారు ముళ్ళు పోసినా కూడా ఉప్పునీరు ఎదురు రావటంతో నారుమల్లు చచ్చిపోతున్నాయని, ఇలా రెండుసార్లు మదులు పోసినా ఉపయోగం లేకుండా పోతుందంటున్నారు. తమ యందు దయవుంచి అవుట్ ఫాల్స్ మీద అధికారులు కాస్త దృష్టిపెట్టి తమను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సేవలందిస్తున్న మంచి ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి)

రూ. 5కే భోజనం పెట్టి అమ్మలా ఆదుకుంటున్న ప్రభుత్వమిదని పేర్కొన్నారు. రైతుల కష్టాల్లో భాగంపంచుకొని వారిని కష్టాల నుంచి గట్టెక్కించాలని ధాన్యం కొనుగోలులో చెల్లించాల్సిన బకాయిలకు సంబంధించి రూ. 1,674 కోట్లను చెల్లించి ప్రభుత్వం ఆదుకుందన్నారు. సొంత భూమిపై హక్కు పోతుందనే భయాందోళనలతో ఉన్న భూ యజమానుల ఆలోచనలను పరిగణనలోకి తీసుకొని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దుచేసి భూహక్కులపై ప్రభుత్వం భరోసా కల్పించిందన్నారు.

నిరుద్యోగ యువత భవిష్యత్తుకు బంగారు బాట వేయాలనే లక్ష్యంతో మెగా డీఎస్సీ వేసి ఉద్యోగావకాశాలను కల్పించాలన్న సాహసోపేత నిర్ణయం తీసుకున్నది ఈ ప్రభుత్వమేనన్నారు. ఇటీవల అధిక వర్షాలు, వరదల వల్ల జిల్లా అతలాకుతలం అయిందన్నారు. ముఖ్యంగా విజయవాడ నగరం బుడమేరు ముంపుతో రాత్రికిరాత్రి జలమయమైన సంఘటనను తెలుసుకొని అప్పటికప్పుడే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హుటాహుటిన క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను గమనించి, బాధితులకు అండగా నిలిచి వారిని అన్ని విధాలా ఆదుకోవాలనే లక్ష్యంతో కలెక్టర్ కార్యాలయాన్నే సచివాలయంగా మార్చుకొని రేయింబవళ్లు నిద్రాహారాలు మాని రాష్ట్రస్థాయి



ఉన్నతాధికారులు, మంత్రివర్గాన్ని, శాసనసభ్యులను, ఇతర ప్రజాప్రతినిధులందరినీ నగరానికి రప్పించారన్నారు. ఒక్కో ప్రాంతానికి ఒక్కో ప్రజాప్రతినిధి, ఐఏఎస్ అధికారికి బాధ్యతలు అప్పగించి బాధితులకు సంపూర్ణ సహాయ సహకారాలు అందేవరకు విశ్రమించని ముఖ్యమంత్రి నేతృత్వంలో తీసుకున్న చర్యలు ఇది మంచి ప్రభుత్వమనేదానికి నిదర్శనమని పేర్కొన్నారు. రానున్న కాలంలో ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం వినూత్న పథకాలను అమలుచేస్తుందని.. వాటిని సద్వినియోగం చేసుకొని ఆర్థిక పరిపుష్టిని సాధించాలని కలెక్టర్ సృజన స్థానిక ప్రజలకు సూచించారు.

# దిగ్విజయంగా వంద రోజులు పాలన పూర్తి





**జగ్గయ్యపేట సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ :** దిగ్విజయంగా వంద రోజులు పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా జగ్గయ్యపేట మండలం, వేదాద్రి గ్రామంలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్యమాట్లాడుతూ. అందరి మంచి కోరుతూ రాష్ట్ర ప్రగతికి పాటుపడుతూ ప్రజలతో ఇది మంచి ప్రభుత్వం అనిపించుకుంది కూటమీ సర్కారు. దిగ్విజయంగా వంద రోజులు పాలన పూర్తి చేసుకుంది అన్నారు 2024 జూన్ 12న నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి సెప్టెంబర్ 20వ తేదీకి 100రోజులైంది. రాష్ట్ర ఖజానాను జగన్ మోహన్ రెడ్డి దివాలా తీయించినా 100 రోజుల్లోనే 100కు పైగా అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను చేశారన్నారు. మొదటి వంద రోజుల్లో జగన్ ప్రభుత్వం రూ.250 పెన్షన్ పెంచడం తప్ప మరే ఇతర హామీని అమలు చేయలేదు అన్నారు. మళ్లీ జగనే వచ్చి ఉంటే కరెంట్ ఛార్జీల బాదుడు, కరెంటు కోతలు పెరిగి ఉండేవి అన్నారు. ప్రజల ధన, మాన, ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ ఉండేది కాదన్నారు. పింఛన్ రూ. 3 వేలకే పరిమితమై ఉండేదన్నారు. నేడు చంద్రన్న చల్లని పాలనలో ప్రజలు స్వేచ్ఛగా జీవించగలుగుతున్నారు అని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు ఒకేసారి రూ.1,000 పెంచి 1వ తేదీనే ఇళ్ల వద్ద రూ.4వేలు ఇవ్వడం జరిగిందనిఅన్నారు. బకాయిలు రూ. 3వేలు కూడా కలిపి రూ.7వేలు పెన్షన్ ను 64లక్షల మందికి పైగా ఇవ్వడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి. నిరుద్యోగ యువతకు 16,437 ఉపాధ్యాయ నియామకాలకు మెగా డీఎస్సీకి చర్యలు తీసుకున్నారు. తొమ్మిది డీఎస్సీల ద్వారా 1996 నుండి నేటి వరకు చంద్రబాబు ప్రభుత్వాలు 2,32,179 మంది ఉపాధ్యాయ నియామకాలు చేశాయి అన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా యువతకు ద్రోహం చేశారని అన్నారు.పేదవారి ఆకలి తీర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 100పైగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి పేదల పెన్నిధి అయ్యారు. విజయవాడ వరద బాధితులకు ప్రస్తుత ప్రభుత్వం ప్రతి ఇంటికి 25 కేజీల బియ్యం, 2 కేజీల బంగాళదుంపలు 2 కేజీల కందిపప్పు, 1 కేజీ చక్కెర, 1 లీటర్ పామాయిల్, బిస్కెట్లు అందించింది. ఆదివాసి ప్రాంతాలలో జగన్ ప్రభుత్వం గోదావరి వరద బాధితులకు 5 కేజీల బియ్యం, 50 గ్రాముల కందిపప్పు, 4 టమోటాలు, 4 బంగాళాదుంపలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుందన్నారు. హామీ మేరకు ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేసి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించారని అన్నారు. డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలను రూ. 5లక్షల నుండి రూ. 10లక్షలకు పెంచారన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమరావతికి రూ.15వేల కోట్లు మంజూరు చేసింది.పోలవరం నిర్మాణానికి రూ.12,500కోట్లు కేంద్రం అనుమతి పొందారు. కర్నూలుజిల్లా ఓర్వకల్లు, కడప జిల్లా కొప్పర్తి పారిశ్రామిక పార్కులకు రూ. 25వేల కోట్లు పెట్టుబడులు, 75వేల మంది యువతకు ఉపాధికి కేంద్రం ఆమోదించిందన్నారు. వాట్సాప్ సందేశానికి స్పందించిన మంత్రి నారా లోకేష్, 25 మంది దివ్యాంగ విద్యార్థుల మార్కుల మెమోల్లో మార్పులు చేసి ప్రతిష్టాత్మకమైన ఐఐటీ, నీట్, ఐఐఐటి లలో ప్రవేశాలకు చొరవ తీసుకున్నారన్నారు. డిప్యూటీ సీయం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఆగస్టు 23న స్వర్ణ గ్రామపంచాయతీ పేరిట రాష్ట్ర వ్యాప్తంగా 13,326 పంచాయతీల్లో ఒకేరోజు గ్రామసభలు నిర్వహించారు. రూ.4,500 కోట్ల విలువైన ఉపాధి హామీ పనులకు తీర్మానాలు చేశారు. ఒకేరోజు సభలు నిర్వహించడం అతిపెద్ద గ్రామ పాలనగా గుర్తిస్తూ వరల్డ్ రికార్డ్ యూనియన్ తమ రికార్డుల్లో నమోదు చేసిందని అన్నారు. ప్రజావేదిక, ప్రజాదర్బార్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ 50 వేలకు పైగా అర్జీల స్వీకరించి వాటికి పరిష్కార మార్గం చూపిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ కట్టా వెంకట నరసింహారావు, గ్రామ సర్పంచ్ గుడారు పేరయ్య, మాజీ సర్పంచ్ పసుమర్తి జగజ్జీవన్ రామ్, మాజీ ఎంపీటీసీ తూమాటి నాగేశ్వరరావు, క్లస్టర్ అడుసుమిల్లి ప్రభాకర్,గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కన్న జానకి రామయ్య,గుగులోతు శివ నాయక్, మూడు రాంబాబు,బండి వంశీకృష్ణ,బండి నరేష్,రవి, బుజ్జి,నాగయ్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాము మరణం టీడీపీకి తీరనిలోటు





## ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి పుట్ల రమణ

**కృష్ణలంక మేజర్ న్యూస్:** తనదైన శైలిలో సామాజిక స్పృహ తో ప్రజా సమస్యలను గుర్తించి టీడీపీ అధినాయకత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో ముందుండే టీడీపీ నేత పందిరి రాము మరణం పార్టీకి తీరని లోటు అని ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి పుట్ల రమణ అన్నారు. కృష్ణలంక 17వ డివిజన్ రాణి గారి తోటలో తెలుగుదేశం పార్టీకి అండగా ఉంటూ ప్రజల అవసరాలను పార్టీ సహాయ సహకారాలు అందిపుచ్చుకొని పనిచేసిన పందిరి రాము 54 సం. గురువారం రాత్రి గుండుపోటుతో మృతి చెందారు. ఆయన భౌతిక కాయానికి 17 డివిజన్ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులంతా వారి భౌతికకాయానికి నివాళులు అర్పించారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి పుట్ల రమణ మాట్లాడుతూ రాము క్యాటరింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగించుకునే వారిని, తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించడంలో అందరికి ఆదర్శంగా ఉండేవారన్నారు. అలాగే వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళి అర్పించిన వారిలో టీడీపీ నాయకులు ముని పోలిపల్లి, వేల్పుల శౌరి, షేక్ మాధర్ మల్లెల కుమారి, వేల్పుల గురవయ్య, పాతకోటి బాబురావు, వేల్పుల సురేష్, షేక్ ఏమినా, మోరా విజయ, ఏ.విశ్వనాథ్, కొమ్ము వెంకటేశ్వరరావు, జి.యేసుపాదం, జి. గోపి, జి.రమణయ్య, ధనికుల వెంకటమ్మ, కనకరత్నం, గోవిందమ్మ, శ్యామల, అప్పారావు పాల్గొన్నారు.

## జైపూర్ రగ్స్ 'రగ్ ఉత్సవ్ 2024' ప్రారంభం



**విజయవాడ, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్ :** చేతితో తయారు చేసిన రగ్గుల తయారీలో జైపూర్ రగ్స్ ప్రపంచంలోనే అతిపెద్దదని, 'రగ్ ఉత్సవ్ 2024' తో మళ్లీ మీ ముందుకు వస్తున్నామని జైపూర్ రగ్స్ డైరెక్టర్ యోగేష్ చౌదరి తెలిపారు. ఇది గ్రామీణ భారతీయ హస్తకళాకారుల కళాత్మకతకు ఒక వేదిక అన్నారు. చేతితో తయారు చేసిన తివాచీలు, రగ్గులు ఈ ఉత్సవంలో ఉంటాయన్నారు. ఢిల్లీ, ముంబై, పూణే, జైపూర్, బెంగళూరు, చెన్నై, అహ్మదాబాద్, సూరత్తో పాటు ఆన్‌లైన్‌లో కూడా అందుబాటులో కలవన్నారు. గత ఏడాది ఉత్సవం అత్యుత్తమ విజయాన్ని సాధించిందన్నారు. ఆన్‌లైన్‌తో సహా భారతదేశంలోని అన్ని జైపూర్ రగ్స్ స్టోర్‌లలో పదిహేను కోట్ల విక్ర యాలు చేశామన్నారు. ఈ ఏడాది యాభై కోట్ల ఆదాయాన్ని అంచనా వేస్తున్నా మని తెలిపారు. జైపూర్ రగ్స్ రూ.975 కోట్ల టర్నోవర్‌తో ఉందన్నారు. పూణె, లండన్‌లలో కొత్త స్టోర్‌లను విజయవంతంగా ప్రారంభించిన అద్భుతమైన ఆర్థిక సంవత్సరం నుంచి తాజాగా జైపూర్ రగ్స్ రగ్ ఉత్సవ్ స్ఫూర్తితో మరో సారి హృదయాలను దోచుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. భారతదేశం, మిలన్, దుబాయ్, రష్యా, చైనా తదితర ప్రదేశాలలో 17 స్టోర్‌లతో.. ఇప్పుడు భారతదేశంలో ప్రత్యేకంగా నెల రోజుల పండుగ నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. రగ్ ఉత్సవ్‌లో ఐదు వేలకు పైగా రగ్గులలో ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కటి సంప్రదాయం, సంస్కృతి, హస్తకళ ప్రత్యేక కథను తెలియజేస్తుందని పేర్కొన్నారు. మొట్టమొదటిసారి జైపూర్ రగ్స్ కళాత్మకతకు ప్రసిద్ధి చెందిన 'మంచహా' సేకరణపై ప్రత్యేకమైన డీల్‌ను అంది స్తున్నాని పేర్కొన్నారు. ఈ రగ్ ఉత్సవంలో పాల్గొనే వారు జైపూర్ రగ్స్ గూడీస్ ను గెలుచుకునే అవకాశం కలదన్నారు. గేమ్‌లలో పాల్గొనవచ్చన్నారు. జైపూర్ రగ్స్ ప్రసిద్ధ సేకరణలు బోల్డ్, కాంటెంపరరీ 'కాంటౌర్', 'జెనెసిస్' నుంచి 'హసీండా', 'ఇమారా', 'జైపూర్ వుందర్‌కమ్మర్' తదితర విభిన్న శ్రేణి డిజైన్‌లను ప్రదర్శిస్తుందని తెలిపారు. 'కస్బా', 'మిథోస్' పౌరాణిక ఆకర్షణతో సహా ప్రతి సేకరణ ఈ ఉత్సవంలో ప్రత్యేక ఆఫర్‌లతో అందుబాటులో ఉంటాయన్నారు.

## డివిజనల్ పశుసంవర్ధక శాఖ డిడి. డాక్టర్‌గా జి.మోసెస్ వెస్లీ



**నందిగామ,సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ :** నందిగామడివిజనల్ పశు సంవర్ధక శాఖ డివిజనల్ డైరెక్టర్ గా డాక్టర్.జి. మోసెస్ వెస్లి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందిగామ పశుసంవర్ధక శాఖ డివిజనల్ పరిధిలో పశువులకు సంపూర్ణ ఆరోగ్యం కోసం మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు.



## మీలాదున్నభి రోజున ఘర్షణలపై సిట్టు బృందంతో సమగ్రత దర్యాప్తు


**పెడన, మేజర్ న్యూస్ :** మిలాదున్నబి సందర్భముగా ముస్లిం సోదరులు స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద జెండాలు, బ్యానర్లు కట్టుచుండగా అక్కడ సమీపానగల వినాయక గుడి ఉన్నందున ముస్లింలు తమ మతం జెండాలను కదుతుండగా వినాయక గుడి కమిటీ వారు అభ్యంతరం తెలపడంతో జరిగిన ఘర్షణలపై సమగ్ర దర్యాప్తు కొరకు జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఒక ప్రత్యేక సిట్టు బృందాన్ని ఏర్పాటు చేశామని సి.సి.ఎస్. డి.ఎస్.పి అబ్దుల్ సుభాన్ అన్నారు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్లో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఈనెల 16న స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద గల వినాయకుని గుడి వద్ద ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణను అదుపు చేయుటకు జిల్లా పోలీసు యంత్రాంగం అక్కడికి రావడం జరిగిందని తెలిపారు. పరిస్థితిని అదుపు చేసే సమయంలో ఇరు వర్గాలు రాళ్ల దాడి చేసుకున్నారని ఆ క్రమంలో ఒక కానిస్టేబుల్ తలకు గాయం అయిందని పోలీసు వాహనం యొక్క అద్దం పగలటం కూడా జరిగిందని పేర్కొన్నారు. ఈ ఘటనలపై మూడు కేసులు పెడన పోలీస్ స్టేషన్‌లో నమోదు చేశామని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సిసిఎస్ డిఎస్పి, ముగ్గురు సీఐలతో కలిసి ఒక ప్రత్యేక సిట్ బృందాన్ని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ ఘర్షణలపై నిష్పక్షపాతమైన దర్యాప్తు కొనసాగించి బాధ్యులైన వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు చట్టపరంగా తీసుకుంటామని అన్నారు. ఈ ఘర్షణలకు సంబంధించిన సమాచారం ఏమైనా ఉంటే అధికారులకు తేలయపరచవలసిందిగా కోరారు. అంతేగాక కొంతమంది చేస్తున్న వదంతులను నమ్మవద్దని అలాగే సోషల్ మీడియాలో వచ్చిన వదంతులను కూడా నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.అసత్య ప్రచారాలు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐలు సాహిర, ఎన్ వి వి ఎస్ మూర్తి, హబీబ్ భాషా, పోలీసు సిబ్బందితదితరులు ఉన్నారు.

## ఏకత్వ పాఠశాలలో ఘనంగా ప్రారంభమైన స్పేస్ ఆన్ వీల్స్



**నందిగామ, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్ :** వీరులపాడు మండలం పొన్నవరం గ్రామ పరిధిలోని ఏకత్వ సీబీఎస్ఇ పాఠశాలలో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో,విభ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో అంతరిక్ష పరిశోధనలు, ఉపగ్రహ నమూనాలు తదితర అంశాలపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు చేపట్టిన స్పేస్ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని వీరులపాడు మండల విద్యాశాఖాధికారి పాల్ కెనడీ ప్రారంభించారు. విద్యార్థులకు శాస్త్ర, సాంకేతిక రంగాలపై అవగాహన కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఆయా రంగాలలో అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ అమరనేని రమేష్, డైరెక్టర్లు అమరనేని మనోజ్, అమరనేని సింధూర, ప్రిన్సిపాల్ ఏఎన్ సూర్యావతి, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## డబ్ల్యూఎఫ్-సి510 ట్రూలీ వైర్‌లెస్ ఇయర్‌బడ్స్‌ను విడుదల చేసిన సోనీ ఇండియా



**విజయవాడ మేజర్ న్యూస్ :** కాంపాక్ట్ డిజైన్‌లో సోనీ యొక్క ప్రఖ్యాత నాణ్యమైన ధ్వనిని అందిస్తూ, డబ్ల్యూఎఫ్-సి510 ట్రూలీ వైర్‌లెస్ ఇయర్‌బడ్‌లను సోనీ ఇండియా విడుదల చేసింది. ఈ ఇయర్‌బడ్‌లు సరసమైన ధరలో మెరుగైన ఫీచర్‌లతో పాటు శక్తివంతమైన బ్యాటరీ జీవితాన్ని, సౌకర్యవంతమైన డిజైన్‌ను కలిగి, నీలం, పసుపు, నలుపు, తెలుపు రంగుల్లో లభిస్తాయి. ప్రత్యేక లాంచ్ ఆఫర్‌గా, సోనీ రూ. 1,000ల అదనపు క్యాష్ బ్యాక్ ఆఫర్‌ను అందిస్తోంది. అక్టోబర్ 31 వరకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ఛానెల్‌లలో ఎంపిక చేసిన క్రెడిట్ కార్డ్‌ల ద్వారా డబ్ల్యూఎఫ్-సి510 ఇయర్‌బడ్‌లపై రూ. 3,990 ధరలో దీనిని పొందవచ్చు.

## ఏఐ శక్తితో సామ్‌సంగ్ ఇండియా బిగ్ టీవీ ఫెస్టివల్




**విజయవాడ మేజర్ న్యూస్ :** ఈ పండుగ సీజన్‌ను తమ 'బిగ్ టీవీ ఫెస్టివల్' ప్రమోషన్‌తో మరింత ఆనంద దాయకంగా మార్చడానికి సామ్‌సంగ్ సిద్ధంగా ఉంది. నియో క్యూఎల్ఈడి 8కె, నియో క్యూఎల్ఈడి 4కె, ఓఎల్ఈడి, క్రిస్టల్ 4కె యుహెచ్ డి టీవీల వంటి ప్రీమియం ఏఐ ఆధారిత పెద్ద స్క్రీన్ టెలివిజన్‌లపై సాటిలేని డీల్‌లను అందిస్తూ, పరిమిత వ్యవధి ఆఫర్‌లను ఈ నెల 14 నుండి నవంబర్ 10 వరకు అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇందులో భాగంగా, ఉత్తేజకరమైన ఉచితాలు, క్యాష్‌బ్యాక్‌ను అందిస్తాయి. వీటితో పాటుగా మూడు సంవత్సరాల వారంటీ, ప్రత్యేక ఈఎంఐ ఆఫర్‌లను సైతం అందిస్తుంది.

## పేకాట శిబిరంపై పోలీసులు ఆకస్మిక దాడి



**కోడూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పోటు మీద గ్రామ సమీపంలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై అవనిగడ్డ డి.ఎస్.పి మురళీధర్, సిఐ యువకుమార్ ఆదేశాలతో పోలీసులు గురువారం ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈ దాడిలో 8 మంది పేకాటరాయుళ్లను, మూడు వేల నగదు, ఆరు ద్విచక్ర వాహనములు స్వాధీనపరచుకొని వారిపై కేసు నమోదు చేసి నట్లు కోడూరు ఎస్సై పి.శిరీష తెలిపారు. కోడూరు మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు నిర్వహించిన ఎడల వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మహిళల్లో ప్రమాదకరంగా పెరుగుతున్న ఎండోమెట్రియల్ క్యాన్సర్

### మణిపాల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, విజయవాడలోని ప్రముఖ సర్జికల్ ఆంకాలజిస్ట్, రోబోటిక్ సర్జన్ డాక్టర్ ధర్మేంద్ర కుమార్ వి



**విజయవాడ, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్ :** అత్యంత సాధారణ స్త్రీ జననేంద్రియ క్యాన్సర్లలో ఒకటైన ఎండోమెట్రియల్ క్యాన్సర్ ( గర్భాశయ క్యాన్సర్ అని కూడా చెబుతుంటారు) ఆంధ్రప్రదేశ్లో గణనీయంగా పెరుగుతోందని ప్రపంచ గైనకాలజిక్ అంకాలజీ దినోత్సవం సందర్భంగా మణిపాల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, విజయవాడలోని ప్రముఖ సర్జికల్ ఆంకాలజిస్ట్, రోబోటిక్ సర్జన్ డాక్టర్ ధర్మేంద్ర కుమార్ వి తెలిపారు. ఒకప్పుడు పెద్ద వయసు మహిళలను ఎక్కువగా ప్రభావితం చేసే ఈ వ్యాధి ఇప్పుడు యువతులలో కూడా ఎక్కువగా నిర్ధారణ అవుతోంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆసుపత్రులు, ముఖ్యంగా విజయవాడ, తిరుపతి, రాజమండ్రి వంటి నగరాల్లో, స్త్రీ జననేంద్రియ క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని నివేదించబడ్డాయి. వీటిలోనూ ఎండోమెట్రియల్ క్యాన్సర్ పెరుగుతున్న ఆందోళనగా మారిందన్నారు. ఎండోమెట్రియల్ క్యాన్సర్కు సమర్థవంతంగా చికిత్స చేయడంలో, ముఖ్యంగా డా విన్సీ రోబోటిక్ సిస్టమ్ వంటి అధునాతన వైద్య సాంకేతికతల లభ్యతతో, తొలిదశ లోనే రోగ నిర్ధారణ యొక్క ప్రాముఖ్యతను డాక్టర్ ధర్మేంద్ర నొక్కిచెప్పారు. రోగనిర్ధారణ అలస్యమైన ఎడల అది తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తుంది." అని ఆయన హెచ్చరించారు. ముందస్తు వ్యాధి నిర్ధారణ పరీక్షలు, రోబోటిక్ – సహాయక శస్త్ర శస్త్రచికిత్స వంటి అధునాతన చికిత్సా పద్ధతులను మెరుగ్గా స్వీకరించటం యొక్క తక్షణ అవసరమని ఆరోగ్య సంరక్షణ నిపుణులు, మణిపాల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, విజయవాడ నుండి సర్జికల్ అంకాలజిస్ట్ దర్మేంద్ర తెలిపారు.

### అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించడమే

# 'ఇది మంచి ప్రభుత్వం' ముఖ్య ఉద్దేశం





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం వంద రోజుల్లో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించడం "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. జిల్లా కలెక్టర్ శుక్రవారం స్థానిక 6వ డివిజన్ బ్రహ్మపురంలో అధికారులతో కలిసి పర్యటించి ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని, కూటమి ప్రభుత్వం 100 రోజుల్లో అమలు చేసిన సంక్షేమ పథకాలు వివరించారు. కూటమి ప్రభుత్వం సామాజిక పింఛన్లు 3 వేల రూపాయల నుండి 4 వేల రూపాయలకు పెంపు చేయడంతో పాటు, 2024 ఏప్రిల్ నుంచి పెంచిన పింఛను జూలై నెలలో 7వేల రూపాయలు లబ్ధిదారులకు అందించిన విషయం కలెక్టర్ వివరించి, అదేవిధంగా అంగవైకల్యం కలవారికి, బెడ్ రిడెన్ వారికి 15 వేల రూపాయల వరకు పింఛను పెంపు చేయడం జరిగిందని వివరించారు. ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ప్రారంభించి బడుగు బలహీన శ్రామిక వర్గాలకు 5 రూపాయలకే అల్పాహారం, 5 రూపాయలకే భోజనం అందిస్తోందన్నారు. ఈ పర్యటనలో వృద్ధురాలు వీరరాజేశ్వరి తన చేయి ఫ్రాక్చర్ అయిందని, సరైన వైద్యం అందక ఇబ్బందులు పడుతున్నానని తెలుపగా, కలెక్టర్ స్పందించి ఆమె కుమారునితో ఫోన్లో మాట్లాడి ఆమెకు అందిన వైద్యం గురించి అడిగి తెలుసుకుని, ఈమె వివరాలు తీసుకుని ఎన్టీఆర్ వైద్య సేవ కింద అవసరమైతే విజయవాడ రిఫర్ చేసి నెట్వర్క్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 6వ డివిజను బ్రహ్మపురంలో (కలెక్టరేట్ వెనుక) గతంలో రెవిన్యూ ఉద్యోగులకు ప్రభుత్వం మార్కెట్ ధరకు కేటాయించిన స్థలాలలో నివసిస్తున్న వారు లేదా వారి వారసులు తమ ఇబ్బందులు కలెక్టర్కు వివరిస్తూ 22ఏ నిషేధిత జాబితాలో ఉన్నందున క్రయవిక్రయాలకు ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నామని తెలుపగా, సంబంధిత ఫైలు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. స్థానిక నాయకులు దిలీప్ డివిజన్లో సమస్యలు కలెక్టర్కు వివరించారు. మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బాపిరాజు, జెడ్పిసిఈఓ ఆనంద్ కుమార్, స్థానిక సచివాలయ సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

# రెడ్డిగూడెంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

### వంద రోజుల పాలనలో సాధించిన విజయాలపై ప్రజల్లోకి వెళ్లిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు

### ప్రజలతో ముఖాముఖి, ఫిర్యాదుల స్వీకరణ



**రెడ్డిగూడెం, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్ :** ఎన్డీఏ మహాకూటమి పాలనకు వంద రోజులు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'ఇది మంచి ప్రభుత్వం' పేరిట కొత్త కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమం వారం రోజుల పాటు ఈ నెల 26వ తేదీ వరకు జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు శుక్రవారం రెడ్డిగూడెంలో జిల్లా పరిషత్ కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ వంద రోజుల్లో ప్రభుత్వం సాధించిన విజయాలు, సీఎం చంద్రబాబు ప్రజల కోసం కష్టపడుతున్న వైనం, తీసుకున్న ప్రజాహిత నిర్ణయాల గురించి ప్రజలకు వివరించారు. రెడ్డిగూడెం ప్రధాన సెంటర్లో పలు దుకాణాలకు, ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి ఎన్డీఏ మహాకూటమి ప్రభుత్వ పాలన గురించి వివరించారు. ముందుగా గ్రామంలో ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజల సమస్యలను అప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తగు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అనంతరం 'ఇది మంచి ప్రభుత్వం' అనే కరపత్రాలను, ఇంటింటికీ పంపిణీ చేసి స్టిక్కర్లను అతికించారు. ముందుగా రెడ్డిగూడెం గ్రామంలో ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కి ఘన స్వాగతం లభించింది. మహిళలు హారతులు ఇచ్చి ఆయన్ని ఘనంగా స్వాగతించారు. పలువురు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన ఇన్చార్జి అక్కల రామ్మోహన్ (గాంధీ ),తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కె విజయబాబు మండల టిడిపి అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వర్ రెడ్డి, తాసిల్దార్ సుశీల దేవి, వెలుగు ఏపిఎం శ్రీనివాస్, జిల్లా రైతు ప్రధాన కార్యదర్శి జానాలపాటి వేణుగోపాల రెడ్డి, రామినేని బుజ్జి, జనసేన మండల అధ్యక్షులు చాపలమడుగు కాంతారావు ఎన్డీఏ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం కరపత్రాల పంపిణీ పరిశీలన



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవారం సాయంత్రం "ఇది మంచి ప్రభుత్వం" శీర్షికతో ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు చేసిన కార్యక్రమాలు గురించి తెలియజేసే కరపత్రాన్ని శిఖామణి సెంటర్‌లో సచివాలయం సిబ్బంది ప్రజలకు అందజేస్తున్న పనితీరును విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పరిశీలించారు. ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే అన్న శీర్షికతో సచివాలయం సిబ్బంది ప్రజలకు కూటమి ప్రభుత్వం ప్రజలకు సంక్షోభంలో కూడా సంక్షేమాన్ని అందిస్తూ వచ్చిన మొదటి వంద రోజుల్లోనే ప్రజల చేత ఇది మంచి ప్రభుత్వం అనిపించుకునేలా నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డీఎస్సీలో 16.437 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేపట్టడం, పెంచన్లను ఒకేసారి 1000 రూపాయలు పెంచి 4000 రూపాయలు ఇవ్వటం ఒకటైతే మొదటి నెల ఒక్కొక్కరికి రూ.7,000 చొప్పున ఒకరోజే 65.18 లక్షల మందికి ఇంటింటికి వెళ్లి రూపాయిలు 4, 408 కోట్ల పంపిణీ చేయడం దేశంలోనే ఒక తిరుగులేని సంక్షేమ చరిత్రని, ప్రతినెలా ఒకటో తారీకునే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నారని, 1674.4.7 కోట్ల ధాన్యం కొనుగోలు బకాయిలను చెల్లించి అన్నదాతను ఆదుకున్నారని, స్థానిక సంస్థలకు రూ.1452 కోట్లు ఇచ్చి పంచాయతీలకు ప్రాణం పోశారని, పేదల కోసం రాష్ట్రవ్యాప్తంగా ఐదు రూపాయలతోనే ఆకలి తీర్చే 175 అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించారని, ప్రజలకు నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేస్తూ ప్రజల ఆస్తులకు భద్రత కల్పించారని, నగరం వరదల్లో వెలుగుల లాడుతున్న ప్పుడు పది రోజులపాటు బస్సులోనే ఉండి నిద్రాహారాలు మాని ప్రజలను ఓ తండ్రిలా కాపాడుకున్న చంద్రబాబుని, తెలిపే ఈ కరపత్రానికి పంపిణీ సచివాలయం సిబ్బంది ప్రజలకు అందిస్తున్న తీరును విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ పరిశీలించారు.



## 100 రోజుల్లోనే 'ఇది మంచి ప్రభుత్వం' అని అనిపించుకున్న కూటమి ప్రభుత్వం

**కోడూరు, మేజర్ న్యూస్ :** సంక్షోభంలోనూ సంక్షేమ పథకాలు అమలు చేసి అభివృద్ధికి రెక్కలు తొడిగి మొదటి 100 రోజుల్లోనే 'ఇది మంచి ప్రభుత్వం' అని ప్రజల చేత అనిపించుకున్నది కూటమి ప్రభుత్వమని ఇలాంటి జనరంజకమైన పాలన అందించటం ఒక్క నారా చంద్రబాబు నాయుడుకే సాధ్యమని వారికి అనుక్షణం వెన్నంటి ఉండి పంచాయితీలకు ప్రత్యేక నిధులు కేటాయిస్తున్న ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌కి కూడా ప్రత్యేక అభినందనలు అని కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి సభ్యుడు బండే శ్రీనివాసరావు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'ఇది మంచి ప్రభుత్వం' కరపత్రాలను సంబంధిత అధికారులతో, స్థానిక నాయకులతో కలిసి కోడూరు మండలం ఎర్రారెడ్డిపాలెం లో ఇంటింటికి తిరిగి అందిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బండే శ్రీనివాసరావు, ముళ్ళపూడి బసవయ్య, చింతల రమేష్, తుంగల రాజేష్, పోతుల నాగరాజు, బండే వెంకటేశ్వరరావు, స్థానిక నాయకులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కానూరు గ్రామ పంచాయితీలో కృష్ణజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం అను కార్యక్రమం ద్వారా 100 రోజులలో కూటమి ప్రభుత్వం చేసిన కొన్ని ముఖ్యమైన కార్యక్రమాలు అనగా మెగా డీఎస్సీ, పెన్షన్ నగదు 4000 రూపాయలకు పెంపు,లండ్ టైటిలులింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్ పునరుద్ధరణ, నగర వరదలలో ప్రభుత్వం చేసిన సహాయక చర్యలు తదితర అంశాల గురించి తెలియచేస్తూ కరపత్రాలు, స్టికర్స్ ప్రతి ఇంటికి అందచేయడం జరిగింది. సదరు ప్రోగ్రాం కి బొమ్మిడి ఏడుకొండలు, పీత రాము చిటికినేటి అయ్యప్ప, దివి మహేష్, గోపు నరేష్, గోపు వెంకట రమణ, బోలిశెట్టి నాని, మోకా వెంకన్న, వీరా చిన్న, వంకా కాశి, పంచాయితీ సెక్రటరీ, విఆర్ఓ, సచివాలయ సిబ్బంది మొదలగువారు పాల్గొన్నారు.

## అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించిన విక్కుర్తి



**కోడూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పులిగడ్డలో జరుగుతున్న 20వ వార్షిక గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమాన్ని పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాస్ ప్రారంభించారు.. శుక్రవారం మధ్యాహ్నం పులిగడ్డ గౌడ పాలెం యువతతో కలసి నవరాత్రి పందిరిలో పూజలు నిర్వహించిన శ్రీనివాస్ అనంతరం ఉత్సవ కమిటీ, యువత నిర్వహిస్తున్న అన్న సమారాధన కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.. ఈ సందర్భంగా స్థానిక యువతతో, అక్కడి రాజకీయ ప్రముఖులు, మహిళలతో గ్రామ పరిస్థితులు గురించి అడిగి తెలుసుకొని ఉత్సవ కమిటీ 20 సంవత్సరాలుగా వార్షిక గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం పట్ల ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో విక్కుర్తి రాంబాబు, గ్రామ పెద్ద చన్ను గాంధీ, ఉత్సవ కమిటీ ముఖ్యులు చెన్ను ఓంకార్ మూర్తి, చేన్ను గోపి, దావు నాగబాబు, చేన్ను గోపిరాజు, చేన్ను ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షోభంలోనూ సంక్షేమం





## రాష్ట్రాన్ని అభివృద్ది పదం వైపు పరుగులు పెట్టిస్తున్న కూటమి ప్రభుత్వం

### తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా ప్రచార కార్యదర్శి పి. వి. ఫణి కుమార్

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సంక్షోభంలోనూ సంక్షేమం అందించి, రాష్ట్రాన్ని అభివృద్ది పదం వైపు కూటమి ప్రభుత్వం పరుగులు పెట్టిస్తుందని తెలుగు దేశం పార్టీ కృష్ణా జిల్లా ప్రచార కార్యదర్శి పి. వి. ఫణి కుమార్ అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తవుతున్న సందర్భంగా మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ లో తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా ప్రచార కార్యదర్శి, 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, పి. వి. ఫణి కుమార్, డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గంజాల రవికుమార్, డివిజన్ సచివాల ఎడ్మిన్, షేక్ అల్లాబక్షు కూటమి ప్రభుత్వం 100 రోజులలో ప్రజలు మెచ్చే విధంగా చేసిన కార్యక్రమాలు, అందించిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను డివిజన్ లోని ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేసి, స్టిక్కర్స్ పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా ప్రచార కార్యదర్శి, 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం లోటు బడ్జెట్ లో అధికారంలోకి వచ్చినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి, పట్టుదల వలన నిరుద్యోగ యువతకు మెగా డీఎస్సీ 16,437 ఉపాధ్యాయ పోస్టులు 100 రోజుల్లోనే భర్తీ చేసి నిరుద్యోగ యువతకు కూటమి ప్రభుత్వం అండగా నిలబడింది అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో పేద ప్రజల పొట్ట కొట్టి కక్షతో తీసేసిన అన్నా క్యాంటీన్‌లను రాష్ట్రవ్యాప్తంగా పున ప్రారంభించి ఐదు రూపాయలకే పేదవాడి ఆకలి తీరుస్తున్న ఘనత చంద్రబాబు నాయుడు ది, కూటమి ప్రభుత్వమే అన్నారు. అవ్వ తాతల పెన్షన్ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పెంచి ఇచ్చిన ఘనత చంద్రబాబు దే అన్నారు. రాష్ట్రంలో గత వైసిపి పాలకులు ప్రజలకు నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దుచేసి, ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించారని, ఇంటింటికి వెళ్తుంటే ప్రజలు చంద్ర బాబును, పవన్ కళ్యాణ్ లను మెచ్చుకుంటున్నారు అన్నారు. రాష్ట్రంలో గత వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగులకు పదో తారీకు వచ్చిన జీతాలు అందించలేని జగన్మోహన్ రెడ్డి ఉద్యోగులను మోసం చేస్తే, కూటమి ప్రభుత్వంలో చంద్ర బాబు ఒకటో తేదీకే ఉద్యోగులకు జీతాలు అందిస్తూ ఉద్యోగుల మన్ననలు పొందారు అన్నారు.

కృష్ణాజిల్లాలో వరదలు విలయ తాండవం చేస్తుంటే, ముఖ్య మంత్రి చంద్రబాబు బస్సులో ఉండి నిద్రాహారాలు మాని రాష్ట్ర ప్రజలకు ఒక తండ్రి లాగా చంద్రబాబు సేవ చేశారు అన్నారు. గత ప్రభుత్వం రైతులను మోసం చేసి ధాన్యం కొనుగోలు బకాయిలు వైసిపి ప్రభుత్వం చెల్లించకపోతే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెద్ద ఎత్తున రైతులకు ధాన్యం బకాయిలు చెల్లించింది అన్నారు. గత వైసిపి ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తే, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పంచాయతీలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించి పంచాయతీలకు జీవం పోసిన ఘనత చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల ఘనత అన్నారు. ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని చంద్రబాబు నెరవేరుస్తారని, వంద రోజులలోనే ఇచ్చిన హామీలలో ముఖ్యమైన హామీలను నెరవేర్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు, కోమటి వెంకటేశ్వరరావు, బిజెపి నాయకులు, ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి, సూరిశెట్టి హరికృష్ణ, తదితరులతోపాటు 45వ డివిజన్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చాగంటిపాడులో ఇది మంచి ప్రభుత్వం



**పామర్రు సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆదేశంతో తోట్లవల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరపనేని శివరాం ప్రసాద్ సూచన మేరకు శుక్రవారం చాగంటిపాడు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం., కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఈ వంద రోజులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన మంచి పనులను వివరించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు, పంచాయతీ సిబ్బంది కలసి ఇంటింటికి కరపత్రాలను, గోడపత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తో పాటు సీనియర్ తెలుగుదేశం నాయకులు మర్రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మట్టా అమృత బాబు, కలపాల జాన్, వై.నాగరాజు, నందేటి దేవిడ్, కొవ్వల కోటేసు, కె.నాని తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం



**పామర్రు సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గ పరిధిలోని తోట్లవల్లూరు మండలం ఐలూరు గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. జనసేన నాయకుడు బర్మా అశోక్ నేతృత్వంలో పంచాయతీ సిబ్బంది, సచివాలయం ఉద్యోగులు, జన సైనికులు గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం 100 రోజుల్లో చేసిన మంచి పనులను, అభివృద్ధిని వివరించడంతోపాటు కరపత్రాలు, గోడపత్రికలను పంపిణీ చేశారు.

## సుపరిపాలన అంటే చంద్రబాబు పాలనే...



**గన్నవరం, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల పాలనలో సీఎం చంద్రబాబు రాష్ట్రాభివృద్ధితో పాటు ప్రజల కోసం ఎన్నో చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. శుక్రవారం గన్నవరం మండలం పొమర్తి నగర్, అల్లా పురం గ్రామాల్లో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం సందర్భంగా పొమర్తి నగర్ లో ఏర్పాటు చేసిన గ్రామ సభ లో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ సుపరిపాలన అంటే మంచి పరిపాలన అని అది కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అందిస్తుందని అన్నారు. దీనికి నిదర్శనమే ఒకటవ తారీకున ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు, ఒకటో తారీకునే వృద్ధులకు, వికలాంగులకు పింఛన్లు అందించడం అన్నారు. రాష్ట్ర బడ్జెట్ ను ఐదు రెట్లు పెంచిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు అని పేర్కొన్నారు. చంద్రబాబు కన్నా మంచి అడ్మినిస్ట్రేటర్ రాష్ట్ర ప్రజలకి దొరకరని స్పష్టం చేశారు. గత ముఖ్యమంత్రి వ్యక్తిగత స్వలాభం కోసం పని చేస్తే ఇప్పటి ముఖ్యమంత్రి ప్రజల కోసం పని చేస్తున్నాడని అన్నారు. సుపరిపాలన కోసం చంద్రబాబు పని చేస్తున్నారన్నారు. నాకు ఘన విజయాన్ని కట్టబెట్టిన గన్నవరం ప్రజల కోసం ఐదేళ్లు కష్టపని పని చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోనే బెస్ట్ నియోజక వర్గంగా గన్నవరంను తీర్చిదిద్దుతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు, ప్రసాద్, తహసీల్దార్ శివయ్య, జనసేన నేత లక్ష్మణ రావు, బీజేపీ నాయకులు అన్నపురెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,నీటి సంఘాల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల గోపాల కృష్ణ, చిమట రవి వర్మ, నరేంద్ర అధికారులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సంక్షేమంతో వందరోజుల కూటమి పాలన

### మండల టీడీపీ అధ్యక్షులు వీరంకి వీరాస్వామిన్

**నందిగామ, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రజా ప్రభుత్వ పాలన ఎంతో అభివృద్ధి దిశగా ఎన్నో అడుగులు వేసిందనీ వందరోజుల పాలన అత్యద్భుతమని నంది గామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామిన్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే సౌమ్య ఆదేశాల మేరకు కంచల, ఐతవరం, అంబరుపేట, గ్రామాల్లో ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వీరాస్వామిన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధిపై ప్రజలకు వివరించినారు. రాబోయే రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలపై ప్రజలకు వివరించడం జరుగుతుందని స్పష్టం చేసారు. శుక్రవారం 'ఇది మంచి ప్రభుత్వం' పేరుతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇచ్చిన హామీలను ఒక్కోటిగా నిజం చేస్తూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముందుకు సాగుతోందన్నారు. ఏరోజుకారోజు తెలియని ఉద్యోగుల, పెన్షన్‌దారుల జీతాలు ఠంఛనుగా ఒకటినే జమ చేస్తున్నామన్నారు. ఖాళీ ఖజానా నుంచి మళ్లీ ఆర్థిక పరిపుష్టి దిశగా పంచాయతీలు పయనం ఈ వందరోజుల్లో పంచాయతీలకు కోట్ల రూపాయల ఆర్థిక సంఘం నిధులు జమ చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో సూపర్‌సిక్స్ పథకాలు ప్రక టించింది. అందులో ఒక్కో హామీని వడి వడిగా అమలుచేస్తోందన్నారు. ఇప్పటికే పింఛన్ల పెంపు అమలు చేసింది. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలెండర్ అందివ్వబోతోంది. ఇంటింటికి కుళా యిపైనా సమీక్షించింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపైనా ఇప్పటికే అధ్యయనం దాదాపు పూర్తిచేసిందని వీరాస్వామిన్ తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో కంచల గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ఐతవరం తెలుగుదేశం గ్రామ పార్టీ నాయకులు అంబర్పేట గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు సచివాలయం సిబ్బంది పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇది మంచి ప్రభుత్వంలో కాగిత



**పెడన, మేజర్ న్యూస్ :** సంక్షోభంలోనూ సంక్షేమం అందించి, అభివృద్ధికి రెక్కలు తొడిగి, మొదటి 100 రోజుల్లోనే 'ఇది మంచి ప్రభుత్వం!' అని ప్రజల చేత కూటమి ప్రభుత్వం అనిపించుకుంటుందని నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు గూడూరు మండలం తలకటూరు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాల్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ 100 రోజుల్లో ప్రజలు మెచ్చిన 'ఇది మంచి ప్రభుత్వం' పోస్టర్ను నియోజవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ చేతుల మీదుగా విడుదల చేశారు. అనంతరం కాగిత మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డీఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టడం, పింఛన్లు ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు ఇవ్వడం ఒకటైతే... మొదటి నెల ఒక్కొక్కరికీ రూ.7000లు చొప్పున ఒకేరోజు 65.18 లక్షల మందికి ఇంటింటికీ వెళ్ల రూ. 4,408 కోట్లు పంపిణీ చేయడం దేశంలోనే ఒక తిరుగులేని సంక్షేమ చరిత్ర అన్నారు. ప్రతి నెలా ఒకటో తారీఖునే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నారు. రూ.1674.47 కోట్ల ధాన్యం కొనుగోలు బకాయిలను చెల్లించి అన్నదాతను ఆదుకున్నారు. స్థానిక సంస్థలకు రూ.1452 కోట్లు ఇచ్చి పంచాయతీలకు ప్రాణం పోశారని తెలిపారు. పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 5 రూపాయలతోనే ఆకలి తీర్చే 175 అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించడం ప్రజలకు నిద్ర లేకుండా చేసిన "ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్"ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించారని పేర్కొన్నారు. విజయవాడ నగరం వరదలలో విలవిలలాడు తున్నప్పుడు, 10 రోజుల పాటు బస్సులో ఉండి, నిద్రాహారాలు మాని, ప్రజలను ఓ తండ్రిలా కాపాడుకున్నారన్నారు. ఈకార్యక్రమంలో మహాకూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామప్రజలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## కొండముచ్చుల నుంచి ప్రజలకు రక్షణ

**పామర్రు సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ :** గత 15 రోజులుగా నియోజకవర్గ కేంద్రమైన పామర్రులో కొండముచ్చుల బెడద ఎక్కువైంది. గ్రామంలో కొండముచ్చులు విచ్చలవిడిగా తిరుగుతూ కనిపించిన మహిళలు, చిన్నారులపై దాడులు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో గ్రామస్తులు విషయాన్ని స్థానిక శాసన సభ్యుడు వర్ల కుమార్ రాజా దృష్టికి తీసుకురాగా ఆయన వెంటనే స్పందించి కొండముచ్చులను తరిమికొట్టేందుకు అవసరమైన ఏర్పాటు చేయాల్సిందిగా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులను కోరారు. దీనిపై పార్టీ నాయకుడు వల్లూరుపల్లి గణేష్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది, అటవీ శాఖ అధికారులు కలిసి వాటిని బంధించి అటవీ ప్రాంతంలోకి తరలిస్తున్నారు. ఇప్పటివరకు కొన్ని కొండముచ్చులను బంధించామని, మరిన్నింటిని బంధించాల్సి ఉందని అధికారులు తెలిపారు. కొండముచ్చులను బంధించి అటవీ ప్రాంతానికి తరలిస్తున్న దానిపై అటవీ శాఖ సిబ్బందికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## శిశు సంక్షేమంపై అంగన్వాడి సిబ్బందితో సీడీపీఓ సమీక్ష



**నందిగామ, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్:** పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ భాగ్య రేణుక ఆధ్వర్యంలోశుక్రవారం చందర్లపాడు నందిగామ మండలాల అంగనవాడి టీచర్ల కు సమావేశం నిర్వహించారు, వరదలకు దెబ్బతిన్న అంగనవాడి కేంద్రాల పరిస్థితి పై ఆమె మాట్లాడారు. పోషణ మాస ఉత్సవాల్లో భాగంగా గర్భవతులకు పోషణ ఆహారంలో లోపాలు లేకుండా తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకా ఆహారం తీసుకోవడం వల్ల పరిపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని తెలిపారు. గర్భవతులు బాలింతలు కు శిశు మరణాలు జరక్కుండా పోషక ఆహారం పట్ల తల్లులకు అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడి టీచర్లకు యోగా ధ్యానం వ్యాయామం చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు కరుణ కుమారి, వెంకట రావమ్మా, షేక్ తారాబి, షేక్ ఇష్రాత్, శ్రీదేవి శ్రీలత అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలందించడమే బీజేపీ లక్ష్యం



**నందిగామ, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్ :** బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటైన కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి ఏ విధంగా సహాయ సహకారాలు అందిస్తుందో వివరించి సభ్యత్వం ప్రజల వద్ద నుంచి కోరాలని బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూర్ శ్రీరామ్ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఆయుష్మాన్ భారత్ జల్ జీవన్ మిషన్ ఉజ్వల గ్యాస్ లాంటి సామాన్య మధ్యతరగతి ప్రజల సంక్షేమం అలాగే యూరియాకి వేప పూత సబ్సిడీ ఎరువులు లాంటి రైతుల సంక్షేమం ముద్రా రుణాలు ఎంఎస్ఎంఇ ద్వారా యువతకు డ్వాక్రా రుణాల ద్వారా మహిళలకు 60 ఏళ్లు దాటిన వారికి ఆయుష్మాన్ భారత్ అనుసంధానం ఆరోగ్య హెల్త్ కార్డు లాంటి సంక్షేమ పథకాలతో ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజలను ఆదుకోవడమే లక్ష్యంగా బిజెపి చేయూతనిస్తోందని ఇవన్నీటిని తెలిపి ప్రజలకు బిజెపి సభ్యత్వం చేయించి ఆంధ్ర రాష్ట్రంలో బిజెపిని అగ్ర గామిగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నందిగామ నియోజకవర్గ ఇన్చార్జ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదల రమేష్, అవారు బుల్లబ్బాయి, నందిగామ జగ్గయ్యపేట సభ్యత్వం ఇంచార్జి పోరుగంటి నరసింహారావు, జిల్లా అధికార ప్రతినిధి కేదార్నాథ్ శర్మ, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కొత్త సాంబశివరావు, నందిగామ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య, కో కన్వీనర్ శ్రీనివాసరావు, మూడు మండల అధ్యక్షులు గుత్తా బాలకృష్ణ,మనోజ్ సుబ్బారావు నందిగామ ప్రముఖ కామేశ్వరరావు,సీనియర్ నాయకులు గోనెల సత్యనారాయణ, ముక్కపాటి నరసింహారావు, శివ రమాదేవి, లక్ష్మణ్ కృష్ణ మేకల రోజా, రావూరి రమేష్, పాడిపండ్ల జైపాల్,బుర్ర వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టిక్‌ట్యాంక్‌ల ద్వారా కెమికల్ వ్యర్ధాలను బయటకు పంపిస్తున్న కోహాన్స్ ఫ్యాక్టరీ




**జగ్గయ్యపేట సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్:** జగ్గయ్యపేట మండలం ముక్త్యాల గ్రామంలో ఉన్న కోహాన్స్ కెమికల్ ఫ్యాక్టరీ వారు గత రెండు రోజుల క్రితం అక్రమంగా కెమికల్ వ్యర్ధాలను ముక్త్యాల గ్రామం ఊరి బయట అన్ లోడు చేసిన విషయం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అప్రమత్తమైన కోహాన్స్ యాజమాన్యం అప్రమత్తమైంది. ఈ సంఘటనపై స్పందించిన కాలుష్య నివారణ అధికారులు శుక్రవారం కోహన్స్ కెమికల్ కంపెనీకి విచారణ నిమిత్తం వస్తున్నట్లు సమాచారంతో అప్రమత్తమైన కోహాన్స్ ఫ్యాక్టరీ వారు గుట్టు చప్పుడు కాకుండా రహస్యంగా సెప్టిక్ ట్యాంకుల ద్వారా అక్రమ కెమికల్ వ్యర్ధాలను తెలంగాణ ప్రాంతం దొండపాడు గ్రామం వైపు తరలిస్తున్నట్లు ప్రజల ద్వారా తెలుస్తుంది. ఇలాంటి సంఘటనలు ఎన్నో జరిగినట్లు తెలుస్తుంది. ఈ విధంగా దొరికితే దొంగ దొరక్కపోతే దొర అనే చందాన ఈ ఫ్యాక్టరీ వారు వ్యవహరిస్తున్న తీరు కనిపిస్తుంది. కనుక పొల్యూషన్ నియంత్రణ అధికారులు సమగ్ర విచారణ జరిపించి ఫ్యాక్టరీ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. లేని పక్షంలో ఆందోళన చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. అధికారులు యాజమాన్యం వారు ఇచ్చే మామూళ్లతో రికార్డులను తారుమారు చేసే అవకాశాలు ఉన్నాయని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనిపై విచారణ ఏ విధంగా ఉంటుందో వేచి చూడాల్సిందే.




## పట్టణంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం

**పెడన, మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఏడవ వార్డులో ఇంటింటికి అవగాహన కల్పించామని మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగకుమారి ప్రసాద్, కమిషనర్ ఎం.గోపాలరావు తెలిపారు. ఈ మేరకు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడుతుందని తెలిపారు.అంతేగాక మహిళలు తడి,పొడి చెత్తను వేరువేరుగా ఉంచాలని కోరుతూ వారికి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు సానిటరీ ఇన్స్పెక్టర్ పారిశుద్ధ్య కార్మికులు తదితరులు ఉన్నారు.

## శ్రీ చైతన్య స్కూల్లో స్పోర్ట్స్ డేను ప్రారంభించిన సీఐ



**నందిగామ, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్:** పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో స్పోర్ట్స్ డే సందర్భంగా స్పోర్ట్స్ డే వేడుకలు సీఐ నాయుడు ప్రారంభించారు. ప్రిన్సిపల్ రమేష్ పవారి ఆర్ ఐ వినోద్ ఏజిఎం మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా స్పోర్ట్స్ డే వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సీఐ వై వి ఎల్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుండే విద్యార్థులు స్పోర్ట్స్ బాగా ఆడాలని స్పోర్ట్స్ కేటగిరీలో కూడా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని స్పోర్ట్స్ ఆడటం వల్ల మానసికంగా ఉత్తేజంగా ఉంటారని శారీరకంగా దృఢంగా ఉంటారని చదువుతోపాటు స్పోర్ట్స్ పై కూడా విద్యార్థులు ధ్యాస పెట్టాలని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కూడా స్పోర్ట్స్ ఆడేలా ప్రోత్సహించాలని సిఐ అన్నారువిద్యార్థుల మధ్య జరిగిన ఆటల పోటీలను తిలకించిన సీఐ వై వి ఎల్ నాయుడు చైతన్య టెక్నో స్కూల్ పిన్సిపాల్ ఉపాధ్యాయులు తొలగించారు.

## కాధంభరి నరేంద్ర కుమార్ జత్వాని ఇచ్చిన ఫిర్యాదులో ప్రధాన నిందితుడి అరెస్ట్

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఈ నెల 13న ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో ముంబాయికి చెందిన సినీ నటీ కాధంభరి నరేంద్ర కుమార్ జత్వాని ఇచ్చిన ఫిర్యాదు పై ఇబ్రహింపట్నం పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తులో బాగంగా రాబడిన సమాచారం మేరకు ప్రధాన ముద్దాయి అయిన కుక్కల విద్యాసాగర్ కోసం పోలీస్ బృందాలు డిల్లీ, డెహ్రాడూన్ ప్రాంతాలకు చేరుకొని శుక్రవారం డెహ్రాడూన్, ట్రీ ఆఫ్ లైఫ్ రిసార్ట్ సమీపంలో అదుపులోనికి తీసుకుని ట్రాన్సిట్-రిమాండ్ వారెంట్ నిమిత్తం ఉత్తరాఖండ్ 3వ అడిషనల్ చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్ట్ ఆఫ్ డెహ్రాడూన్ లో ప్రవేశపెట్టి అనంతరం విజయవాడలో గల సంబంధిత కోర్ట్‌లో హాజరుపరుచుట నిమిత్తం అక్కడ నుండి విజయవాడ తీసుకువస్తున్నారని పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

## యలమంచిలి కనకరత్నమ్మ అందరికీ ఆదర్శనీయం



**నందిగామ, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్:** పట్టణం లోని కాకాని నగర్ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య కార్యాలయంలో శుక్రవారం నాడు నందిగామ పట్టణ 14వ వార్డుకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయురాలు యలమంచిలి కనకరత్నమ్మ (90) ను 13, 14 వార్డులకు చెందిన ఎన్డీఏ కూటమినేతలతో కలిసి శాలువాతో శాసనసభ్యులు తంగిరాల సౌమ్య సత్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 90 ఏళ్ల వయసులో మానవసేవయే మాధవసేవ అంటూ ఇటీవల అకాల వర్షాలు వరదల వలన ముంపుకు గురైన వరద బాధితుల సహాయార్థం నిత్యవసర సరుకులు మౌలిక సదుపాయాల ఏర్పాటు కొరకు కనక రత్నమ్మవారికి వచ్చే నెలవారి పెన్షన్ 50 వేల రూపాయలలో 30 వేల రూపాయలు విరాళంగా ఇచ్చి అందరికీ ఆదర్శప్రాయాన్నీమయ్యారు. కనకరత్నమ్మని ఆదర్శప్రాయంగా తీసుకుని ఇటీవల సంభవించిన ముంపునకు చాలామంది ఎన్డీఏ కూటమి నేతలు ముందుకు వచ్చి బాధితులను ఆదుకున్నారు. ఇంత పెద్ద వయసులో కూడా పరులకు సహాయ పడాలని ఆమెకు ఉన్న తపన నిజంగా అభినందనీయం కనకరత్నమ్మకి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

## మచిలీపట్నంలో పీహెచ్సీ డాక్టర్ల నిరసన



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో తమ సమస్యలను పీహెచ్సీ డాక్టర్ల ధర్నా సమస్యల పరిష్కారం కొరకు అసోసియేషన్ నాయకులు డి ఎం అండ్ హెచ్ ఓ.కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పాలు బీహెచ్ఈఎల్ నుంచి డాక్టర్లు హాజరయ్యారు.

## పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన రూరల్ డీసీపీ



**నందిగామ, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్:** పట్టణంలోని పోలీస్ స్టేషన్‌ను రూరల్ డిసిపి.కె. మల్లిఖార్జున మహేశ్వర రాజు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నందిగామ పోలీస్ స్టేషన్ లో రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. సిఐ.నాయుడుతో కలిసి గాంధీ సెంటర్‌లో ట్రాఫిక్ ను పరిశీలించారు. అనంతరం చందాపురం, రాఘవాపురం గ్రామాల వద్ద ఏర్పాటు చేసిన దీపావళి మందుల దుకాణాలను తనిఖీ చేశారు.

# సంక్షోభంలోనూ సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యం





**పామర్రు సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ :** సంక్షోభంలోనూ సంక్షేమం దిశగా చూసే ప్రభుత్వం తమ కూటమి ప్రభుత్వమని పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. పామర్రు నియోజకవర్గ పరిధిలోని పెదపారు పూడి మండలం మోపర్రు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ సంక్షేమం – అభివృద్ధి రెండు కళ్ళుగా తమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. బాధితులకు వరద సాయం అందించడంలోనూ తమ ప్రభుత్వం ముందుందన్నారు. అలాగే ఉద్యోగ భద్రత, నూతన ఉద్యోగాల నియామకాల్లో కూడా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రజల పట్ల బాధ్యత కలిగిన జవాబుదారీ ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల ముఖంలో చిరునవ్వు చూస్తున్నామని, అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఎన్నో విపత్తులు మీ సహకారంతో సమర్థవంతంగా ఎదుర్కొన్నామని పేర్కొన్నారు. బుడమేరు ముంపు కారణంగా మీ గ్రామం పూర్తిగా నష్టపోయింది దీనికి మన ప్రభుత్వం పూర్తిగా మిమ్మల్ని ఆదుకుంటుందన్నారు. పెన్షన్లు ఇవ్వలేమని హేళన చేశారు వాళ్లకంటే అధికంగా వారి కంటే ముందే మనం పెన్షన్లు ఇవ్వగలుగుతున్నాం చెప్పిన మాట ప్రకారం నాలుగు వేలు ఆరు వేలు మొదటి రోజు నుంచే ఇవ్వటం మనం ప్రారంభించామని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు సమాజ సేవ మీద ఎంతో ఆసక్తి ఉందన్నారు. ఆయన పంచాయతీలకు సొంత నిధులు ఇచ్చి ఉదారంగా ఆదుకున్నారు భవిష్యత్తులో మీ సహకారంతో మీ గ్రామంలో ఉన్న రహదారులను కూడా బాగు చేసి గోతులు లేకుండా చేసి ప్రధాన రహదారులకు అనుసంధానం చేయడమే మా లక్ష్యం అని తెలియజేశారు. ఈ సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను, గోడపత్రికలను ఎమ్మెల్యే కుమార్ రాజా ఆవిష్కరించారు. అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గర్భిణీ మహిళలకు శ్రీమంతం కార్యక్రమంలో పాల్గొని వారిని ఆశీర్వదించారు. వారికి ఇచ్చే పౌష్టిక ఆహారం గురించి వివరాలు అడిగి తెలుసుకుని పరిశీలించారు. అనంతరం స్వచ్ఛతకి కార్యక్రమంలో భాగంగా తల్లి పేరుతో మొక్క నాటడం అనే కార్యక్రమంలో మంచినీటి చెరువు కట్టపై ఎమ్మెల్యే కుమార్ రాజా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్, జిల్లా పశుసంవర్ధక శాఖ శాఖ డిప్యూటీ డైరెక్టర్, మండల ప్రత్యేక అధికారి డి. శ్రీనివాస్,ఎండిఓ టి. సీతామహాలక్ష్మి, తహసిల్దార్ వై. రంగారావు, పిఆర్ అండ్ ఆర్ డి వి. శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి (చంటి), కార్యదర్శి ఎం రాంబాబు, పార్టీ నాయకులు ఉజ్జినేని అనిల్, రాజేష్,పంచాయతీ కార్యదర్శి దయామణి, అంగన్వాడి సూపర్వైజర్ అనిత, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. కాగా స్థానిక ప్రజాప్రతినిధులైన సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి సభ్యులు, ఎంపీపీ ఈ కార్యక్రమానికి దూరంగా ఉండటం గమనార్హం.

## తుఫాను బాధితుల సహాయార్థం రూ.1,70,000 అందజేసిన విజ్ఞాన్ విద్యాసంస్థలు

**జగ్గయ్యపేట సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్:** సెప్టెంబర్ మొదటి వారంలో వచ్చిన తుఫాను కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలలో కొన్నివేల మందిని నిరాశ్రయులను చేయటం అందరికీ తెలిసిందే. ఈ తుఫాను వరద బాధితుల సహాయార్థం ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆప్సా డెమోక్రటిక్ ఆదేశానుసారం విజ్ఞాన్ విద్యాసంస్థలు కాకాని నగర్, విజ్ఞాన్ నగర్ క్యాంపస్ విద్యార్థులతో విరాళాలు సేకరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, బంధుమిత్రుల సహకా రంతో వసూలయిన మొత్తం రూ. 1,70,000లను ముఖ్యమంత్రి సహాయనిధికి శుక్రవారం ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆప్సా డెమోక్రటిక్ జగ్గయ్యపేట డివిజన్ అధ్యక్షులు షేక్ కాలేషా ద్వారా పంపారు. ప్రకృతి విపత్తుతో నష్టపోయిన బాధితులకు సహా యార్థం స్పందించి జగ్గయ్యపేట నియోజకవర్గంలోనే ఎక్కువ మొత్తం విరాళం అందజేసిన విద్యాసంస్థగా నిలిపిన విజ్ఞాన్ విద్యాసంస్థల




విద్యార్థుల తల్లిదండ్రులకు, బంధుమిత్రులకు స్కూల్ యాజమాన్యం, కేడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి అభినందనలు తెలియజేసారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం



**నందిగామ, సెప్టెంబర్ 20, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రజా ప్రభుత్వ పాలన ఎంతో అభివృద్ధి దిశగా ఎన్నో అడుగులు వేసింది. వందరోజుల పాలన అత్యద్భుతమని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు శుక్రవారం నుంచి వారం రోజులపాటు కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధిపై ప్రజలకు వివరించడం, రాబోయే రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలపై ప్రజలకు వివరించడం జరుగుతుందని తంగిరాల సౌమ్య స్పష్టం చేసారు. శుక్రవారం కంచికచర్ల మండలం బత్తినపాడులో జరిగిన 'ఇది మంచి ప్రభుత్వం' పేరుతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ఐదేళ్లూ రాజకీయ అక్కసు ప్రదర్శించి రాక్షసానందం పొందిన నిరంకుశత్వం బద్దలై ప్రజల ఆకాంక్షల నుంచి ఉదయించిన కూటమి ప్రభుత్వానికి వంద రోజులు పూర్తయింద న్నారు. ప్రజల ఆకాంక్షలకు పట్టం కడుతూ.. అభివృద్ధే కంకణంగా... ఇచ్చిన హామీలను ఒక్కోటిగా నిజం చేస్తూ.. వైసీపీ అరాచకత్వంతో కుంటుపడ్డ నియోజకవర్గానికి మళ్లీ జవసత్వాలు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం రూపురేఖలను మార్చే దిశగా ఈ వందరోజుల్లో వడివడిగా ఎన్నో అడుగులు వేసుకుంటూ కదులుతోంది. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముందుకు సాగుతోందన్నారు. ఏరోజుకొస్తాయో తెలియని ఉద్యోగుల, పెన్షన్‌దారుల జీతాలు ఠంఛనుగా ఒకటినే జమ చేస్తున్నామన్నారు. అరకొర పింఛన్ స్థానంలో పెంచిన పెన్షన్ నేరుగా లబ్ధిదారుల ఇంటికే అందజేత కార్యక్రమం, అన్న క్యాంటీన్లకు అయిదేళ్ల గ్రహణం వీడి పేదోడి ఆకలి తీర్చుతూ కళకళలాడుతున్నాయన్నారు. ఖాళీ ఖజానా నుంచి మళ్లీ ఆర్థిక పరిపుష్టి దిశగా పంచాయతీలు పయనం ఈ వందరోజుల్లో పంచాయతీలకు కోట్ల రూపాయల ఆర్థిక సంఘం నిధులు జమ చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో సూపర్‌సిక్స్ పథకాలు ప్రక టించింది. అందులో ఒక్కో హామీని వడివడిగా అమలుచేస్తోందన్నారు. ఇప్పటికే పింఛన్ల పెంపు అమలు చేసింది. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలెండర్ అందివ్వబోతోంది. ఇంటింటికి కుళాయిపైనా సమీక్షించింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపైనా ఇప్పటికే అధ్యయనం దాదాపు పూర్తిచేసిందని తెలిపారు. శుక్రవారం నుంచి ఆరు రోజులపాటు 'ఇది మంచి ప్రభుత్వం' పేరిట ఎమ్మెల్యేలు ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టామన్నారు. కేంద్రం, రాష్ట్రం చేసిన పనుల వల్ల ప్రజలకు ఎలాంటి మేలు జరుగుతోందనే విషయాన్ని చెప్పడంతోపాటు భవిష్యత్తులో చేయబోయే కూటమి ప్రభుత్వ కార్యక్రమాల గురించి వివరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, బీజేపీ నాయకరాలు, ఎంపీ పురందేశ్వరి ఇప్పటికే పిలుపునివ్వడంతో అన్నిచోట్లా ఈ ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి వెళ్లేవిధంగా ఈ కార్యక్రమం సాగేందుకు ఎక్కడికక్కడ ఏర్పాట్లు చేసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులతోపాటు కూటమి నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## కొత్త ప్రయాణాన్ని ప్రారంభించిన ఇండియా పోస్టల్

**విజయవాడ మేజర్ న్యూస్ :** కస్టమర్ అనుభ వాన్ని పెంపొందించే దిశగా ఒక ముఖ్యమైన దశలో, ఇండియా పోస్ట్ అనేక వినూత్న కార్యక్ర మాలను ప్రవేశపెట్టింది. ఈకార్యక్రమాలన్నీ ఎంఓసీ జ్యోతిరాదిత్య మాధవరావు సింధియా, ఎంఓఎస్‌సీ పెమ్మసాని చంద్రశేఖర్ ప్రారంభించిన 100 రోజుల కార్యక్రమంలో భాగంగా కస్టమర్ సంతృప్తికి, డిజిటల్ సాధికారతతో కూడిన భవిష్యత్తు కోసం ఇండియా పోసట్ యొక్క నిబద్ధతను ప్రదర్శించారు. ఈ వినూత్న సేవలతో, పోస్టల్ సేవల రంగంలో అగ్రగామిగా తన స్థానాన్ని బలోపేతం చేసుకోవడానికి ఇండియా పోస్ట్ సిద్ధంగా ఉంది. పోస్టట్ మాస్టర్ జనరల్, విజయవాడ రీజియన్, డీఎస్‌వీఆర్.మూర్తి, తపాలా సేవ యొక్క ల్యాండస్కేప్ను మారుస్తామని వాగ్దానం చేసే ఉతేజకరమైన పరిణామాలను పంచుకున్నారు.

### అంతర్జాతీయ వ్యాపారం కోసం కొత్త కార్యక్రమాలు



**డాక్ ఘర్ నిర్యాత్ కేంద్రాలు:** డాక్ ఘర్ నిర్యాత్ కేంద్రాలు దేశవ్యాప్తంగా వాణిజ్య ఎగుమతులను ప్రోత్సహించడమే లక్యంగా పెట్టుకున్నాయి. దేశవ్యాప్తంగా 1,000 కంటే ఎక్కువ డీఎన్‌కేలు స్థాపించబడినందున, ఈ కేంద్రాలు ఎగుమతిదారులకు ఎగుమతి చేసే తపాలా బిల్లుల ఇ-ఫైలింగ్, సెల్ఫ్-బుకిం గ్, ఎలక్రానిక్ కస్టమ్స్ క్లియరెన్స్, ప్యాకేజింగ్, ఉచిత పిక్-అప్, ట్రకింగ్, వాల్యూమ్-ఆధారిత తగ్గింపులతో సహా అనేక రకాల సేవలను అందిస్తాయి. ఎగుమతిదారులకు మద్దతు, మార్గదర్శకంగా. ఈ డీఎన్‌కేల ద్వారా అంతర్జాతీయ వ్యాపారాన్ని విప్లవాత్మకంగా మార్చేందుకు ఇండియా పోస్ట్ సిద్ధమైంది. ఒక్క విజయవాడ రీజియన్లోనే 11 డీఎన్కేలు పనిచేస్తున్నాయి. ఆన్లైన్లో డాక్యుమెంటేషన్ పూర్తి చేయడానికి పోస్టల్ డిపార్టెమ్మెంట్ కస్టమ్ డిపార్టెమ్మెంట్తో కలిసి పనిచేసింది. ఐఈసీ (దిగుమతి ఎగుమతి కోడ్), జీఎస్టీఇన్ ఉన్న ఎగుమతిదారులు ఆన్లైన్ పోర్టల్లో సులభంగా నమోదు చేసు కోవచ్చు https://dnk.cept.gov.in/customers.web. పోర్టల్ ద్వారా, వారు తమ లొకేషన్ సౌలభ్యం నుండి సరుకులను బుక్ చేసుకోవచ్చు, కస్టమస్ క్లియరెన్స్ ఫారమ్లను పూరించవచ్చు, ఆన్లైన్లో ఇన్వాయిస్లను అప్లోడ్ చేయవచ్చు. కస్టమర్ పార్శిల్ను బుక్ చేసినప్పుడు అవసరమైన అన్ని ఎగుమతి డాకుమెంటేషన్ను డక్ ఘర్ నిర్యాత్ కేంద్రాలలో పూర్తి చేయవచ్చు. అయితే, కస్టమర్లు తమ పార్సెల్లను వ్యక్తిగతంగా సమర్పించడానికి డీఎన్‌కేలను సంద ర్శించాలి. ఇది ఆన్లైన్లో చేయవచ్చు, కాంటాక్ట్ కస్టమర్లకు ఉచిత పికప్ సౌ కర్యం అందుబాటులో ఉంది. డాక్ చౌపాల్ అనేది ఒక సమగ్ర కమూనిటీ కార్యక్రమం, దీనిద్వారా ఒకే శిబిరంలో ప్రజలకు వివిధ పోస్టల్ సేవలు అందించబడతాయి. పోస్టల్ పథకాలు, ఉత్పతుల (సేవింగ్స్ బ్యాంక్ సేవలు, ఇండియా పోస్టాట్ పేమెంట్ బ్యాంకసేవలు, పోస్టల్ లైఫ్, (గ్రామీణ తపాలా జీవిత బీమా సేవలు, ఆధార్ సేవలు,) గురించి ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ సేవలను అందించడానికి తపాలాశాఖ చేపట్టిన చొరవ ఇది. డాక్ నిర్యాత్ కేంద్రాల ద్వారా పాస్ పోర్ట్ సేవలు, ఇ-కామర్స్, ఎగుమతి సులభతర సేవ, ప్రభుత్వ సంసథలు యూత్, ఇతర సనిక సంసథలతో సమన్వయంతో, ప్రభుత్వ విధులు, సంక్షేమ పథకా లకు వారిని ఒప్పించడం ద్వారా పౌరులకు సౌలభ్యం, సౌకర్యాన్ని మెరుగుపరచడం గ్రామీణ నివాసితులు, ప్రభుత్వ విధుల మధ్య ముఖ్యమైన లింక్గా పనిచేస్తాయి, విజయవాడ ప్రాంతంలో పోస్టల్ ఉత్పతుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి, ముఖ్యంగా గ్రామీణ ప్రజలకు ఆర్దిక చేరికపై అవగాహన కల్పించడానికి డాక్ చౌపల నిర్వహించబడ్డాయి. డిజిపిన్ ప్రభుత్వ, ప్రైవేట్ సేవల పౌర-కేంద్రీకృత డెలివరీ కోసం సరళీకృత చిరు నామా పరిష్కారాలను నిర్ధారిస్తూ, భారతదేశంలో ప్రామాణికమైన, జియో-కోడెడ్ అడ్రసింగ్ సిస్టమ్ను స్థాపించడానికి పోసైట్స్ డిపార్టెమ్మెంట్ ఒక చొరవను ముందుకు తీసుకువెళుతోంది. డిజిటల్ పోస్టల్ ఇండెక్స్ నంబర్ (డిజిపిన్) పేరుతో జాతీయ స్థాయి అడ్రస్సింగ్ గ్రిడ్ ఆధారిత చిరునామా వ్యవస్థను అభివృద్ధి చేయడం కోసం డిపారెట్మెంట్ ఐఐటీ హైదరాబాద్లో కలిసి పనిచేసింది. ఈ వ్యవసథ జియోస్పెషియల్ గవర్నెనె యొక్క బలమైన, దృఢమైన స్తంభంగా పని చేస్తుంది, ఇది పబ్లిక్ సర్వీస్ డెలివరీలో మెరుగుదలలు, వేగవంతమైన అత్యవసర ప్రతిస్పందన, లాజిస్టిక్స్ సామర్థ్యానికి గణనీయమైన ప్రోత్సాహాన్ని అందిస్తుంది. డిజిపిన్ యొక్క ఆగమనం భౌతిక స్థానాలు, వాటి డిజిటల్ ప్రాతినిధ్యం మధ్య కీలకమైన అంతరాన్ని తగ్గించడం ద్వారా డిజిటల్ పరివర్తన వైపు భారతదేశం యొక్క ప్రయాణంలో ఒక విప్లవాత్మక దశను సూచిస్తుంది. డిపార్టెమ్మెంట్ పబ్లిక్ ఫీడ్బ్యాక్ కోసం నేషనల్ లెవల్ అడ్రస్సింగ్ గ్రిడ్ 'డిజిపిన్' బీటా వెర్ష న్ ను విడుదల చేస్తోంది. పరిశ్రమల ప్రముఖులు, సాంకేతిక సంస్థలు, ప్రభుత్వాలు, ప్రజలు పాల్గొనడానికి, వారి విలువైన ఇన్పుట్స్ను అందించడానికి ప్రోత్సహించబడ్డాడారు, ఇది డిజిపిన్ యొక్క స్పెసిఫికేషన్లను చక్కగా తీర్చిదిద్దడంలో సహాయపడుతుంది.

# పార్కుల్లో స్వచ్ఛత హి సేవ

## సింగల్ యూస్ ప్లాస్టిక్ బ్యాన్ పై ర్యాలీ : నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర






**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర స్వచ్ఛత హీసేవలో భాగంగా, ప్రజలను ఎంతగానో ఆహ్లాదపరిచే రాజీవ్ గాంధీ పార్క్, రివర్ ఫ్రంట్ ప్లాజా లో శానిటేషన్ డ్రైవ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2, 2024 వరకు జరుపుకుంటున్న స్వచ్ఛత హి సేవలో కార్యక్రమంలో భాగంగా ప్రజలు ఆహ్లాదంగా గడిపే ప్రదేశాలలో శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారని అన్నారు. శుక్రవారం రాజీవ్ గాంధీ పార్క్, రివర్ ఫ్రంట్ ప్లాజా, స్క్రాప్ పార్కులలో నగర పౌరుల సహకారంతో పార్కులను పరిశుభ్రపరుస్తూ, ప్రజలకు మరింత ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేలా చేయటమే ఈ కార్యక్రమం ఉద్దేశం అని తెలిపారు. అంతేకాకుండా సింగిల్ యూస్ ప్లాస్టిక్ బ్యాన్ అంశంపై ప్రజలకు అవగాహన కల్పించేలా పాఠశాల విద్యార్థులు, కళాశాల విద్యార్థులు, నగర పౌరులు ర్యాలీలో పాల్గొని ప్రజలకు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను వివరించి, వాళ్లకు అవగాహన కల్పించే దిశగా ర్యాలీ నిర్వహించారని అన్నారు అందులో



భాగంగా శుక్రవారం ఉదయం గాంధీజీ మహిళా కళాశాల, బీసెంట్ రోడ్, కృష్ణవేణి రోడ్లలో విద్యార్థిని, విద్యార్థులు, నగర పౌరులు ర్యాలీని నిర్వహించి ప్రజలందరికీ అవగాహన కల్పించారని తెలిపారు. బీసెంట్ రోడ్ లో జరిగిన సింగల్ యూస్ ప్లాస్టిక్ బ్యాన్ ర్యాలీ కార్యక్రమంలో టిడిపి ఫ్లోర్ లీడర్ నెలిబండ్ల బాలస్వామి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడను ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దాలని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని బ్యాన్ చేస్తూ ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ తీసుకోవాలని అన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడటం వల్ల ప్రజలకు కలిగే నష్టాలు గురించి వివరిస్తూ బీసెంట్ రోడ్ సింగిల్ యూస్ ప్లాస్టిక్ బ్యాన్ పై ర్యాలీ చేస్తున్న విద్యార్థులకు టిడిపి ఫ్లోర్ లీడర్ నెలిబండ బాలస్వామి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఫ్లోర్ లీడర్ నెలిబండ్ల బాలస్వామి, కార్పొరేటర్ ఉమ్మిడి వెంకటేశ్వరావు (చంటి), అడిషనల్ కమీషనర్ (ప్రాజెక్ట్స్) కె. వి. సత్యవతి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి. రత్నవాళి, శానిటరీ సూపర్వైసర్లు ఇన్స్పెక్టర్లు, సెక్రటరి లు, విధార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీఐఎస్ సర్టిఫైడ్ ఉత్పత్తుల ఎక్స్ పో



## విద్యార్థులకు క్విజ్ పోటీలు, వ్యాస రచన, డ్రాయింగ్ పోటీలు

**విజయవాడ, మేజర్ న్యూస్ :** బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ విజయవాడ బ్రాంచ్ కార్యాలయం ప్రపంచ ప్రమాణాల దినోత్సవం 2024 సందర్భంగా బీఐఎస్ స్టాండర్డ్ క్లబ్ పాఠశాలల విద్యార్థుల కోసం బీఐఎస్ సర్టిఫైడ్ ఉత్పత్తుల ఎక్స్ పోను శుక్రవారం నిర్వహించింది. బీఐఎస్ విజయవాడ సీనియర్ డైరెక్టర్, హెడ్ ఎం.ఎ.జె.వినోద్ ఎక్సపోను ప్రారంభించారు. ఎక్స్ పో స్టాల్లో 50 రకాలకు పైగా ఐఎస్ఐ మార్క్, బీఐఎస్ -సీఆర్ఎస్-మార్క్ ఉన్న ఉత్పత్తులను విద్యార్థులకు ప్రదర్శించారు. ఎక్స్ పో సందర్భంగా వివిధ ఉత్పత్తులకు సంబంధించిన భారతీయ ప్రమాణాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ స్టాల్స్ స్టూడెంట్స్ కు నాణ్యత, ఐఎస్ఐ -మార్క్ చేయబడిన ఉత్పత్తుల గురించి, మన రోజువారీ జీవితంలో ప్రతిరోజూ ఎలా ఉపయోగించబడుతున్నాయి అనే దాని గురించి మరింత తెలుసుకోవడానికి సహాయపడతాయి. 3 స్టాండర్డ్ క్లబ్ పాఠశాలల నుండి సుమారు 120 మంది విద్యార్థులు ఎక్స్ పో కోసం బీఐఎస్ విజయవాడ శాఖను సందర్శించారు.

ప్రపంచ ప్రమాణాల దినోత్సవం 2024 వేడుకలు, స్వచ్ఛతా హి సేవా 4.0 ప్రచారం సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు, వ్యాస రచన, డ్రాయింగ్ పోటీలు వంటి కార్యక్రమాలు జరిగాయి. విద్యార్థులు స్వచ్ఛతా ప్రతిజ్ఞ కూడా చేశారు. ఈ కార్యక్రమంలో అనేక గవర్నమెంట్ స్కూల్స్ విద్యార్థిని విద్యార్థులతో పాటు బిఐఎస్‌కి సంబంధించిన అధికారులు భవన్ నారాయణ, కృష్ణవీర్ తదితర సిబ్బంది పాల్గొన్నారు

## పశ్చిమ ఏసీపీగా ఎన్.ఎస్.వి.కె.దుర్గారావు బాధ్యతలు



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సాధారణ బదిలీల నేపథ్యంలో ఇంటిలిజెన్స్ డి.ఎస్.పి.గా పని చేస్తున్న ఎన్.ఎస్.వి.కె.దుర్గారావు ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనరేట్‌లో పశ్చిమ ఏ.సి.పి.గా బదిలీ అయినారు. ఈ సందర్భంగా ఈ శుక్రవారం పశ్చిమ ఏ.సి.పి. కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన అనంతరం పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబుని మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందించారు.

## పాలకాయతిప్ప కోస్టల్ సెక్యూరిటీ పీసీ సీఐగా రావి సురేష్ రెడ్డి బాధ్యతలు



**కోడూరు, మేజర్ న్యూస్ :** కోడూరు మండలంలో విశాఖపట్నం కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ ఎస్పీ రవి వర్మ వారి ఉత్తర్వుల మేరకు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రావి సురేష్ రెడ్డి శుక్రవారం సాయంత్రం 4 గంటలకు పాలకాయ తిప్ప కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ఓగా చార్జ్ తీసుకున్నారు. ఈ సందర్భంగా సిబ్బంది అందరూ కూడా నూతన సిఐకి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పాఠశాల నూతనభవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే





పామర్రు సెప్టెంబర్ 20 మేజర్ న్యూస్ : పామర్రు మండల పరిధిలోని నెమ్మలూరు గ్రామ శివారు మలయప్పన్ పేటలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనాన్ని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ప్రారంభించారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ఈ పాఠశాల స్థలాన్ని జాతీయ రహదారుల సంస్థ సేకరించడంతో వారు అందించిన 12.50 లక్షల రూపాయలు వ్యయంతో నూతనంగా నిర్మించిన భవనాన్ని ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని, తల్లిదండ్రులు కూడా సహకారం అందించి తమ పిల్లల భవిష్యత్తును బంగారు భవిష్యత్తుగా మార్చుకోవాలని సూచించారు. కాగా 2022 సంవత్సరంలో పనులను ప్రారంభించి మధ్యలో నిర్మాణ పనులు ఆగిపోవడంతో గ్రామస్తులు, తల్లిదండ్రులు ప్రస్తుత ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా దృష్టికి తీసుకురాగా ఆయన స్పందించి వంద రోజులలో ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేయించి ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ నూకల గోపాలం అధ్యక్షతన ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అశోక్ కుమార్, వైస్ ఎంపీపీ ఆరుమళ్ళ రమాదేవి, స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు పల్లికొండ రత్నకుమారి, ఎండిఓ యద్దనపూడి రామకృష్ణ, డివిజనల్ ఉప విద్యాశాఖ అధికారిని పద్మరాణి, ఎంఈఓ గుమ్మడి పద్మ వాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఓ. లక్ష్మీ కనకదుర్గ, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ కోలాబత్తిన వెంకటరమణ, సర్వ శిక్ష సాంకేతిక విభాగం డిఇఇ బి.ప్రసాద్, ఏఈ శ్రీనివాస్ లతోపాటు తల్లిదండ్రులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సూర్య దినపత్రిక నందు
కంచికచర్ల, చందర్లపాడు,
ఇబ్రహీంపట్నం, వీరులపాడు మండలాల్లో
పని చేయుటకు విలేకరులు కావలెను.
ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999